మినీ కథ

# ప్రేరణ

**ఎమ్. పార్థసారధి**

**పాతికేళ్ళొచ్చాయి** భార్యాపిల్లలూ వచ్చారు కాని ఇంకా వుద్యోగమే రాలేదు చెప్పు లరిగేటట్టుగా తిరగటం తనపని ఉదయం లేచి, క్రితంరోజు అప్పుతెచ్చిన మదుపు తెచ్చిపెట్టిన డబ్బుకేమైనా వుంటే వాటితో యింట్లోకి బియ్యమో గోధుమ ఎండో తెచ్చి పడేసి వూరిమీదపడతాడు ఎండెక్కుతుంది కోపం పెరుగుతుంది

నిరుద్యోగ సమస్య వెయ్యి తలల శేషువు లాగా ఈనాటి యువతను కాటేస్తున్నది ఇలా ఎన్నిలక్షల కోట్లమంది యువకులు రోడ్లమీద తిరుగుతున్నారు? ఏమిటీ వ్యవస్థ? ఎవ్వరిదీ తప్పు? ఇంతన్యాయం అక్రమం దౌర్జన్యం దోపిడీ ఎన్నాళ్ళు కొనసాగుతుంది! మిట్ట మధ్యాన్నపు ఎండకు తల తిరుగుతుంది ఆలోచనలు





| | | |
|---|---|---|
| 15 | 20 | 19 |
| 22 | 18 | 14 |
| 17 | 16 | 21 |

(మాదిరి మొత్తం 57)

మొదటి బహుమతి కలర్ టి వి లేక 10,000 రూ/- గానీ

రెండవ బహుమతి 101 జపాన్ మోడల్ సూపర్ సౌండ్ నేషనల్ టేప్‌రికార్డర్ 150/- లకే (చైన్‌లింక్) ఇదివ్యాపార అభివృద్ధిపథకం నిబంధనలు

| | | |
|---|---|---|
| | 22 | |
| | | |
| 19 | | 23 |

పై విధంగా 16 నుంచీ 24 వరకు అంకెలని ఉపయోగిస్తూ ఎటుకూడినా మొత్తం 60 రావాలి మొదట చేరిన ఎంట్రీకి రిష్ట్‌వాచీ బహుమతి 15 రోజులలో పోస్టుకార్డుపై ఎంట్రీలు పంపండి

**SANDIP TRADERS (J H 60)**
**P B No 1289 Delhi 110006**

వేడెక్కుతాయి. భగభగ మండుతాయి. పార్కులో కూర్చుని రచనలు చేస్తాడు. చెప్పులు కుట్టేవాళ్ళు, రాళ్లెత్తేవాళ్ళు, ఏడంతస్తుల భవనాలపై నిలబడి మరో అంతస్తు కడుతున్న కూలీలు ఈ అర్థాకలి బ్రతుకులకు ఎప్పుడు విముక్తి? ఇన్ని కోట్ల పీడితులు .... తాడితులు కడుపట మయినా సరిగ్గారాని పసికూనలు ఆడుకుంటున్నారు. స్కూళ్ళకు వెళ్ళవలసిన పిల్లలు కూలీ చేస్తున్నారు. నెలలు నిండినవాళ్ళు, బాలింతరాళ్ళు ఎర్రటి ఎండలో క్షణం తీరికలేక రెక్కలు ముక్కలు చేసుకుంటున్నారు. ఈ సమాజంలో ఎక్కడ చూసినా దీనుల ఆక్రందనలు, శ్రామికుల ఎముకలు నమిలివేసే బ్రహ్మరాక్షసి యంత్రాలు. ఒళ్ళమ్ముకునే స్త్రీలు.... వికలాంగులు, వాతావరణం, గాలి, నీరు... ఎక్కడ చూసినా కల్మషం. ఈ సమాజం స్వచ్ఛంగా, కొత్త జీవితాన్ని చేర్చి ఎప్పుడు మారుతుంది? అతని రచనలు కొలిమిలో కాల్చిన శలాకలైనాయి.

మాటలు ఈటెలైనాయి. అందులో దీనుల ఆర్తనాదాలు నెత్తుటి కన్నీళ్ళు, అనాథల నిట్టూర్పులు అన్నీ వున్నాయి. లోకం మీద అసహ్యం, ద్వేషం, జుగుప్స. ఇంత వైభవం, ఇన్ని విలాసాలు ఎవరికోసం ఎవరి కడుపులుమాడ్చి ఎందరి కొంపలు కూల్చి వీళ్ళు సుఖపడు తున్నారు? ఈ ధనికుల వైభోగాలనే పథ్యంలో ఎవరి హాహాకారాలు, ఎందరి ఆర్తనాదాలు.... జిగేల్మనే ఈవింత కాంతుల వెనక ఎవరి చితిమంటలు!...

రచయిత వ్యక్తిత్వానికి ప్రతిబింబము అతని రచన. అతని వుద్రేకమే అతని శైలి, లౌకిక దృష్టే యితివృత్తం. అతని రచనల్లో ఒక ఆకర్షణ ఒక వుద్రేకం బాధల్ని ఆక్రందనల్ని ప్ర పదజాలం... కొత్త గొంతు మో పాఠకుల్ని ఆకట్టుకుంది. సాహితీలోకంలో నూతనతార అవతరించింది.

పత్రికలు అతని రచనలు ధారావాహికంగా ప్రచురించాయి. రేడియోలో అతని పాటలు మారుమ్రోగాయి. సినిమావాళ్ళు అతడిచేత మాటలు పాటలు రాయించుకున్నారు. అకాడమీలు అతడి పుస్తకాలకి బహుమతులిచ్చాయి.

సమాజం మారలేదు, పేదల ఆకలి తీరలేదు. అన్యాయాలు అసమానతలు అంతరించలేదు. లోకంలో దుఃఖం ఎప్పటిలాగేవుంది. కానీ ఇప్పుడు అతనికి ప్రేరణ- కీర్తి, డబ్బూ.

---

Edited & Published by V. Leelavathy Raghavaiah at 1-8-519/11 Chikkadapalli, Hyd-20. & Printed by P. Ramakrishna at Raghava Printers 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20.